## ఉన్నత విద్యా సంస్థలలో 2009 లో రాగింగ్ భూతమును నియంత్రించడము కొరకు చేయబడిన యూజీసీ నియమముల సంగ్రహము.

1. పరిచయము: గౌరవనీయమైన సుప్రీమ్ కోర్టు ద్వారా 8.05.2009 న ఇవ్వబడిన సూచనల ప్రకారము మరియు రాగింగ్ భూతమును తరిమి కొట్టడము కొరకు కేంద్ర ప్రభుత్వము మరియు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ల నిర్ణయములను దృష్టిలో పెట్టుకుని ఉంటుంది.

2. లక్షము: దేశము లోని విశ్వ విద్యాలయములు. అనుబంధ విశ్వ విద్యాలయములు మరియు ఇతర ఉన్నత విద్యా సంస్థలలో ఈ నియమములను అమలు పరచడము ద్వారా రాగింగ్ ను నియంత్రించడము మరియు ఈ నియమములను, వాటిలో తెలిపిన న్యాయములను అనుసరించి రాగింగ్ చేసిన వారిని శిక్షించడము ద్వారా రాగింగ్ ను తరిమి కొట్టడము లక్ష్యములుగా ఉన్నాయి.

3. దేనిని రాగింగ్ అని భావిస్తారు?ఈ క్రింది చర్యలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చర్యలు రాగింగ్ కు దారి తీస్తాయి:
   a) ఏ విద్యార్థి అయినా సరే మరొక విద్యార్థిని లేదా క్రొత్తగా వచ్చిన విద్యార్థిని మాటల ద్వారా లేదా రాతల ద్వారా లేదా తను చేసే పనుల ద్వారా వేధించడము, మొరటుగా చూడడము లేదా ప్రవర్తించడము వంటివి చేయడము రాగింగ్ అని భావించబడతాయి
   b) ఏ విద్యార్థి అయినా సరే లేదా విద్యార్థులు కానీ రౌడీల పనులతో లేదా క్రమశిక్షణ లేని చర్యలతో క్రొత్తగా వచ్చిన విద్యార్థిలో లేదా మరే ఇతర విద్యార్థిలో అయినా సరే వేదన కలిగించినా, కష్టపెట్టినా, శారీరకముగా లేదా మానసికముగా వారికి నష్టము కలిగేలా ప్రవర్తించడము కానీ చేయడము వంటివి రాగింగ్ అని భావించబడతాయి.
   c) ఏ విద్యార్థిని అయినా సరే అతను ఉండే సహజ స్థితిలో ఉండనివ్వకుండా చేసి ఆ విద్యార్థి యొక్క లేదా క్రొత్తగా వచ్చిన విద్యార్థి యొక్క మానసిక లేదా శారీరిక ఆరోగ్యముల పైన చెడు ప్రభావమును కలిగించేలా సిగ్గు పడేలా లేదా భరించలేక పోయేలా లేదా అసౌకర్యముగా ఉండేలా చేయమని అడగడము వంటివి రాగింగ్ అని భావించబడతాయి.
   d) పై తరగతిలో ఉన్న ఏ విద్యార్థి చేత అయినా సరే మరే ఇతర విద్యార్థి యొక్క లేక క్రొత్తగా చేరిన ఒక విద్యార్థి యొక్క విద్యకు సంబంధించిన రోజువారీ క్రియాకలాపములకు విఘాతము కలిగించేలా చేయబడిన ఏ పని అయినా సరే రాగింగ్ అని భావించబడుతుంది.
   e) ఒక విద్యార్థి లేదా విద్యార్థుల సమూహమునకు చేయమని అప్పగించబడిన విద్యకు సంబంధించిన ఏ పనులను అయినా సరే పూర్తి చేయడము కొరకు మరే ఇతర విద్యార్థి

యొక్క లేదా క్రొత్తగా చేరిన ఒక విద్యార్థి యొక్క సేవలను కానీ చాలా అతిగా వినియోగించుకోవడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి.

f) ఏ ఇతర విద్యార్థి పైన లేదా క్రొత్తగా చేరిన ఒక విద్యార్థి పైన బలవంతముగా తమ ఖర్చులు రుద్దడము లేదా చాలా ఎక్కువగా ఖర్చు పెట్టించడము వంటివి కూడా రాగింగ్ గా భావించబడతాయి.

g) లైంగిక పరమైన హింస, స్వలింగ సంపర్కము కొరకు దాడులకు దిగడము, బట్టలు తీయించడము, అసభ్యమైన ప్రవర్తన కలిగి ఉండడము, భంగిమలు ప్రదర్శించడము, వ్యక్తికి కానీ లేదా శరీరమునకు కానీ ఏ రకమైన నష్టము లేదా ప్రమాదము కలిగించడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి;

h) ఏ ఇతర విద్యార్థికి అయినా లేదా క్రొత్తగా చేరిన విద్యార్థికి అయినా సరే చాలా చాలా అసౌకర్యము కలిగేలా మాటల ద్వారా కానీ, చేతల ద్వారా కానీ, పోస్టర్ల ద్వారా కానీ, నలుగురి మధ్యలో అవమానించడము కానీ, ఇంకా వాటిలో అతిగా దగ్గరితనము ప్రదర్శించడము లేదా తమ స్వంతము అన్నట్లుగా ప్రవర్తించడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి;

i) కావాలని కానీ లేదా తెలియకుండా కానీ ఏ ఇతర విద్యార్థి లేదా క్రొత్తగా చేరిన విద్యార్థి యొక్క మానసిక ఆరోగ్యమును మరియు తమ పై తమకు ఉన్న నమ్మకమును ప్రభావితము చేసేలా తమ యొక్క అధికారమును చూపించడము, పైశాచిక ప్రవృత్తిని ప్రదర్శించడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి.

4. రాగింగ్ నిరోధమునకు తీసుకోబడే చర్యలు: విద్యా సంస్థ స్థాయిలో, విశ్వ విద్యాలయమ స్థాయిలో, జిల్లా స్థాయిలో ... ఇలా చాలా రకములుగా చర్యలు తీసుకోగలిగే వీలు ఉన్నది. వాటిలో విద్యార్థులు ముఖ్యముగా తెలుసుకోవలసినవి ఈ క్రింద తెలిపిన విధముగా ఉన్నాయి :

- ఏ విద్యా సంస్థ కూడా ఏ రూపములోను రాగింగ్ యొక్క ఏ చర్యను అయినా సరే అనుమతించడము కానీ లేదా ఏవైనా సంఘటనలు జరిగినట్లుగా దృష్టికి తేబడితే పట్టించుకోకుండా వదలి పేయడము కానీ చేయకూడదు మరియు అన్ని సంస్థలు దీని కొరకు అన్ని అవసరమైన మరియు కావలసిన చర్యలు చేపట్టవలసి ఉంటుంది. వాటిలో ఈ నియమములను అనుసరించడము ద్వారా సంస్థలోను మరియు బయట కూడా రాగింగ్ ను నిరోధించాలి అనే లక్ష్యమును సాధించడము కొరకు కృషి చేయాలి.

- అన్ని సంస్థలు కూడా రాగింగ్ చేస్తూ దొరికిపోయిన మరియు/లేదా రాగింగ్ ను ప్రోత్సహిస్తున్న వారిని, ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా రాగింగ్ కు తోడ్పడే వారిని ఈ నియమముల ప్రకారము తగిన విధముగా శిక్షించవలసి ఉంటుంది.
- ఏ విద్యా సంస్థ అయినా తమ సంస్థలో చేరబోతున్న విద్యార్థుల కొరకు తయారు చేసిన ఏ ఎలక్ట్రానిక్, ఆడియో విజువల్ లేదా ప్రింట్ చేయబడిన ఏ రకమైన సమాచారములో అయినా సరే ఈ సంస్థలో రాగింగ్ నిషేధించబడినది అని మరియు రాగింగ్ చేస్తూ దొరికిపోయిన మరియు/లేదా రాగింగ్ ను ప్రోత్సహిస్తున్న వారిని, ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా రాగింగ్ కు తోడ్పడే వారిని ఈ నియమముల ప్రకారము తగిన విధముగా శిక్షింపబడతారు అని ప్రత్యేకముగా తెలియచేయవలసి ఉంటుంది.
- విద్యా సంస్థ యొక్క ప్రాస్పెక్టస్, ఎడ్మిషన్ బ్రోచర్/సూచనల బుక్ లెట్ లో కానీ రాగింగ్ వ్యతిరేక హెల్ప్ లైన్ మరియు విద్యా సంస్థ యొక్క అన్ని ప్రముఖ ఫోన్ నంబర్లను కూడా ఇవ్వవలసి ఉంటుంది. వాటిలో సంస్థ ప్రిన్సిపాల్, టీచర్ల ఫోన్ నంబర్లు, రాగింగ్ వ్యతిరేక కమిటీ లోని సభ్యుల నంబర్లు మరియు రాగింగ్ వ్యతిరేక స్క్వాడ్ ల నంబర్లు, జిల్లా మరియు సబ్ డివిజనల్ అథారిటీల ఫోన్ నంబర్లు, హాస్టల్ వార్డెన్ల నంబర్లు మరియు ఇతర ప్రముఖ కార్య కలాపములకు సంబంధించిన నంబర్లు కూడా ఉండాలి.
- ఎడ్మిషన్ కొరకు ఉన్న అప్లికేషన్ ఫామ్, ఎన్రోల్మెంట్ లేదా రిజిస్ట్రేషన్లు అన్నీ కూడా ముందుగా నిర్వచించబడిన ఫార్మాట్ లో విద్యార్థి చేత సంతకము చేయబడిన ఒక రాగింగ్ నిరోధక వాంగ్మూలమును కలిగి ఉండాలి మరియు మరొక వాంగ్మూలమును వారి తల్లి తండ్రులు/ సంరక్షకులు సంతకము చేసి ఉంచవలసి ఉంటుంది. (ఈ రెండు వాంగ్మూలములను కూడా వెబ్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు).
- ఒక విశ్వ విద్యాలయమునకు అనుబంధముగా ఉన్న ఒక సంస్థలో జరిగిన ఒక సంఘటన గురించి రాగింగ్ వ్యతిరేక హెల్ప్ లైన్ అందుకున్న ఏ ఇబ్బందికరమైన సమాచారము అయినా సరే సంస్థ యొక్క హెడ్ కు, హాస్టల్ ల వార్డెన్ కు, అనుబంధ విశ్వ విద్యాలయ నోడల్ ఆఫీసర్ కు కూడా తెలియ చేయవలసి ఉంటుంది, వారు కూడా బాధ్యత తీసుకోవలసి ఉంటుంది, అలాగే సంబంధిత జిల్లా అధికారులు మరియు అవసరము పడితే జిల్లా మేజిస్ట్రేట్ మరియు పోలీస్ సూపరింటెండెట్ లు పబ్లిక్ డొమైన్ లో వెబ్ ను ఎనేబుల్ చేయాలి మరియు మీడియా కు అందుబాటులో ఉండాలి, ప్రజలకు వెబ్ యాక్సెస్ చేసే అవకాశము ఇవ్వాలి.
- రాగింగ్ వ్యతిరేక స్క్వాడ్ ద్వారా తెలపబడిన ఏ సంఘటన తరువాత అయినా సరే లేదా రాగింగ్ జరిగింది అని ఏదైనా సంఘటన రిపోర్ట్ చేయబడితే సంస్థ యొక్క హెడ్ వెంటనే పెనల్ న్యాయముల ప్రకారము కేస్ ను ఫైల్ చేయాలా వద్దా అని నిర్ణయించాలి మరియు చేయవలసి

వస్తే కనుక తగిన పెనల్ ప్రొవిజన్ల క్రింద సంఘటన తెలపబడిన ఇరవై నాలుగు గంటల లోపుగా తాసే స్వయముగా కానీ లేదా రాగింగ్ వ్యతిరేక కమిటీలోని సభ్యుల ద్వారా కానీ ఒక ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ ఐ ఆర్ ) ను నమోదు చేయవలసి ఉంటుంది.

- ప్రతి విద్యార్థి చేత మరియు అతను/ఆమె యొక్క తల్లి తండ్రులు/సంరక్షకుల చేత సంతకము చేయబడిన మరియు సంస్థల చేత ఎలక్ట్రానిక్ గా స్టోర్ చేయబడిన వాంగ్మూలముల యొక్క సరైన డేటా బేస్ ను కమీషన్ నిర్వహించవలసి ఉంటుంది. ఈ పనిని వారు తామే చేయవలసి ఉంటుంది లేదా దాని కొరకు ఇవ్వబడిన ఏజెన్సీ చేత కానీ చేయించవలసి ఉంటుంది; మరియు అలాంటి డేటా బేస్ తాము అందుకున్న రాగింగ్ ఫిర్యాదుల ఒక ఫంక్షన్ గా కూడా పని చేయవలసి ఉంటుంది; మరియు వాటిని ముందుకు తీసుకుని వెళ్ళవలసి ఉంటుంది.
- సంస్థలు రాగింగ్ వ్యతిరేక చర్యలు చేపడుతున్నారు అని ధృవీకరించుకోవడము కొరకు కమీషన్ యుటిలైజేషన్ సర్టిఫికెట్ లో ఒక ప్రత్యేకమైన నియమమును కూడా కలపవలసి ఉంటుంది, దీనిని వారు కమీషన్ యొక్క సాధారణ లేదా ప్రత్యేక నియమముల ప్రకారము ఏ సంస్థకు అయినా సరే ఆర్థిక సహాయము లేదా గ్రాంట్ లను ఇస్తున్నామేమో చూడాలి.
- ఒక సంస్థకు  ఎక్రిడియేషన్, రాంకింగ్ లేదా గ్రేడింగ్ లు ఇవ్వడము కొరకు ఎం ఎ ఎ సి  చేత లేదా మరే ఇతర అధికారిక ఎక్రిడియేషన్ సంస్థ ద్వారా కానీ జరపబడే పరీక్షలలో ఏ సంస్థలో అయినా సరే రాగింగ్ ఘటన ఏదైనా జరిగితే అది  ఆ సంస్థ కు  ఇవ్వబడే ఎక్రిడియేషన్, రాకింగ్ మరియు గ్రేడింగ్ లను ప్రభావితము చేస్తుంది.
- రాగింగ్ జరిగినట్లుగా ఎలాంటి సంఘటనలు నమోదు కాని, ఇబ్బందులు లేని సంస్థలకు ముందుగా వాటికి సహాయము చేయడము కొరకు ఆర్థిక గ్రాంట్ లు ఇవ్వబడతాయి, లేదా 12B యాక్ట్ క్రింద గ్రాంట్ లను అందుకుంటాయి.

5. రాగింగ్ జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యలు :  క్రింద తెలిపిన విధముగా రాగింగ్ చేసిన విద్యార్థికి సంస్థ శిక్ష వేయవలసి ఉంటుంది::
    - సంస్థ యొక్క రాగింగ్ వ్యతిరేక కమిటీ తమ యొక్క యాంటీ రాగింగ్ స్క్వాడ్ సూచనల ప్రకారము, రాగింగ్ ఎంత స్థాయిలో జరిగింది మరియు దానిలోని నిజానిజములను తెలుసుకుని శిక్షను లేదా ఇతర విషయముల గురించి సరైన నిర్ణయమును తీసుకోవలసి ఉంటుంది.

- రాగింగ్ వ్యతిరేక కమిటీ తమ యొక్క యాంటీ రాగింగ్ స్క్వాడ్ సూచనల ప్రకారము, రాగింగ్ ఎంత స్థాయిలో జరిగింది మరియు దానిలోని నిజానిజములను తెలుసుకుని రాగింగ్ చేసిన వారికి ఈ క్రింద వాటిలో ఒకటి లేదా ఎక్కువ శిక్షలను వేయవలసి ఉంటుంది;
  a) తరగతులకు రానివ్వకుండా నిషేధము వేయడము మరియు విద్యా సంబంధ విషయముల పైన నిషేధము వేయడము.
  b) ఫెలో షిప్ ను ఆపడము/ స్కాలర్ షిప్ ను వెనుకకు తీసుకోవడము మరియు ఇతర లాభములను ఆపి వేయడము .
  c) ఒక టెస్ట్/ పరీక్ష లేదా ఇతర పరీక్షల పద్ధతి నుంచి డిబార్ చేసి వేయడము.
  d) పరీక్షల ఫలితములను బయటకు తెలపకుండా ఆపడము.
  e) ప్రాంతీయ, జాతీయ లేదా అంతర్జాతీయ సమావేశములలో ప్రాతినిధ్యము వహించకుండా, ఆటలు, యువజన పండుగలు మొదలైన వాటిలో పాల్గొననివ్వకుండా డిబార్ చేసి వేయడము.
  f) హాస్టల్ నుంచి కొంత కాలము పాటు తీసి వేయడము కానీ లేదా పూర్తిగా తీసి వేయడము కానీ చేయడము.
  g) ఎడ్మిషన్ ను కాన్సిల్ చేయడము.
  h) ఒకటి నుంచి నాలుగు సెమిస్టర్ల పాటు సంస్థలోనే ఉంచి వేయడము.
  i) సంస్థ నుంచి తీసి వేయబడడము లేదా మరే ఇతర సంస్థలో అయినా సరే తెలపబడిన కాలము పాటు చేరే అవకాశము లేకుండా చేయడము.

- రాగింగ్ చేసిన వ్యక్తులు ఎవరు అనేది గుర్తింపబడనప్పుడు సంస్థ సాముహికముగా శిక్షించవలసి ఉంటుంది.
- రాగింగ్ వ్యతిరేక కమిటీ చేత తెలపబడిన శిక్షకు వ్యతిరేకముగా ఒక అప్పీల్ చేయబడితే వారు , (i) ఒక విశ్వ విద్యాలయము, ఆ విశ్వ విద్యాలయము యొక్క వైస్ ఛాన్సిలర్ కు అనుబంధ సంస్థ పట్ల ఆర్డర్ వచ్చినట్లు అయితే ; (ii) ఒక విశ్వ విద్యాలయము యొక్క ఛాన్సిలర్ కు వచ్చినట్లు అయితే. (iii) పార్లమెంట్ లోని ఒక యాక్ట్ ప్రకారము జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత కలిగిన ఒక చైర్మన్ లేదా సంస్థ యొక్క ఛాన్సిలర్ కు కానీ వచ్చినట్లు అయితే.
- అపాయింట్ చేయబడిన అథారిటీ యొక్క అభిప్రాయము ప్రకారము, రాగింగ్ సంఘటన నమోదు చేయడములో కానీ వెంటనే చర్య తీసుకోవడములో కానీ ఎలాంటి అలసత్వము పనికి రాదు లేదా రాగింగ్ యొక్క ఫిర్యాదుల పట్ల సున్నితత్వము లేకుండా లేదా అలసత్వము లేకుండా ఉండవలసి ఉంటుంది లేదా ఈ నియమముల ప్రకారము

సమయమునకు తగిన విధముగా స్టెప్ లను తీసుకోలేక పోవడము లేదా మరోలా ప్రవర్తించడము, రాగింగ్ సంఘటన లేదా సంఘటనలను నిరోధించడము వంటివి చేయడము, అప్పుడు ఆయా అథారిటీలు శాఖల వారీగా సంస్థ నియమముల ప్రకారము ఆ స్టాఫ్ సభ్యుడు లేదా తప్పు చేసిన వ్యక్తి పట్ల క్రమశిక్షణ చర్యలు చేపట్టవలసి ఉంటుంది. అలా కాకుండా అలసత్వము చూపబడినట్లు అయితే అది సంస్థ యొక్క హెడ్ కు చెందుతుంది, ఆ హెడ్ కొరకు ఇవ్వబడిన అథారిటీ శాఖకు సంబంధించిన క్రమశిక్షణ చర్య తీసుకోవలసి ఉంటుంది మరియు అలాంటి చర్య తీసుకోవడము అనేది ఎలాంటి వ్యక్తిగత భావనలు లేకుండా ఉండాలి మరియు రాగింగ్ కు వ్యతిరేకముగా సమయమునకు తగిన విధముగా చర్యలు తీసుకోక పోవడమునకు శిక్షగా పెనల్ లాస్ కు తగిన విధముగా ఉంటుంది లేదా రాగింగ్ చేస్తూ దొరికిన విద్యార్థికి శిక్షగా ఉంటుంది.